ప్రజాశక్తి
బుధవారం 1 నవంబరు 2023
5
శ్రీకాకుళం

4న 'దిశ'పై సమీక్ష

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో దిశ కార్యక్రమం అమలుపై ఈనెల 4న జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మౌలిక సదుపాయాల మెరుగుదలు, అభివృద్ధి, జిల్లా గ్రామీణాభివృద్ధి, పర్యవేక్షణ కమిటీ సమన్వయ సమావేశంలో జిల్లా ప్రగతి, లక్ష్యాలపై సమీక్షిస్తామని అన్నారు. ఈ కమిటీలో ఉన్న పార్లమెంట్, రాష్ట్ర శాసనసభ, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

'వంశధార' ఆధునికీకరణకు మోక్షమెప్పుడో!

- నాలుగేళ్లగా ప్రతిపాదనలు పంపుతున్న అధికారులు
- తాజాగా రూ.954 కోట్లతో..
- ఆమోదం తెలపని ప్రభుత్వం
- కాలువలు బాగాలేకపోవడంతో శివారు భూములకు నీరందని పరిస్థితి

బ్యారేజీ దృఢంగా ఉంటే కాలువలకు ఎంత పరిమాణంలో నీటినైనా విడిచిపెట్టొచ్చు. కాలువలను పటిష్టంగా తయారు చేస్తే సామర్థ్యం మేరకు కాలువులకు సాగునీరు వదలొచ్చు. అంతేకాదు శివారు భూములకు వరకు సాగు నీరు చేరి భూములు తడుస్తాయి. హిరమండలం మండలం గొట్టాబ్యారేజీ విషయంలో ప్రభుత్వం ఎందుకనో ఈ అంశాలను విస్మరిస్తోంది. బ్యారేజీ లైనింగ్, ఎడమ కాలువ ఆధునికీకరణ పనులకు అధికారులు పంపిన ఫైళ్లకు క్లియరెన్స్ ఇవ్వకుండా నాన్చుతోంది. బ్యారేజీని పటిష్ట చర్యలను పక్కన పెట్టిన ప్రభుత్వం ఆ బ్యారేజీ నుంచి నీళ్లను తోడి హిరమండలం రిజర్వాయరును నింపే పనులకు తొందరపడుతున్న ప్రభుత్వ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

హిరమండలం మండలం గొట్టాబ్యారేజీ నుంచి నీటిని విడిచిపెడుతున్న ఎడమ వైపు కాలువ పరిస్థితి దయనీయంగా ఉంది. కాలువ నుంచి 12 మండలాల పరిధిలోని 1,48,000 ఎకరాలకు సాగునీరందించేలా కాలువను నిర్మించారు. కాలువ నుంచి 2,480 క్యూసెక్కుల నీరు విడిచి పెట్టేలా కాలువను డిజైన్ చేశారు. బ్యారేజీలో నీటి నిల్వలు పుష్కలంగా ఉన్న రోజుల్లోనూ 1800 క్యూసెక్కులకు మించి విడిచిపెట్టలేని పరిస్థితి నెలకొంది. కాలువలు నిర్వహణ లేకపోవడం, గట్లు బలహీనంగా ఉండటంలో అంతకుమించి నీటిని వదిలితే గండికొట్టే ప్రమాదమూ లేకపోలేదు. కాలువ వాస్తవ సామర్థ్యం మేరకు నీటిని విడిచిపెట్టలేకపోవడంతో ఏటా పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లోని వేలాది ఎకరాల భూములు ఎండిపోతున్నాయి. తుపాన్లు, నీటి ప్రవాహ ఉధృతికి క్రమేణా కాలువ గట్టు కోతకు గురవుతున్నాయి. 40 ఏళ్ల కిందట రాతితో నిర్మించిన నిర్మాణాలు ప్రస్తుతం దెబ్బతినడంతో ఎడమ కాలువ సామర్థ్యం అంతకంతకూ తగ్గిపోతోంది. క్షేత్రస్థాయి పరిస్థితులను గుర్తించిన ఇంజినీరింగ్ అధికారులు ఎడమ కాలువను ఆధునికీకరించాల్సిన అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు.

వంశధార కుడి కాలువ (ఫైల్)

ఎడమ కాలువను ఆధునికీరించాల్సిన అవసరముందంటూ తొమ్మిదేళ్లగా అధికారులు ప్రతిపాదనలు పంపుతునే ఉన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత 2019లో మొదటి సారి పంపారు. 2021 మార్చిలో రూ.776 కోట్లతో, 2022 నవంబరులో రూ.954 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. ఇప్పటికీ ప్రభుత్వం ఆ ప్రతిపాదనలకు ఆమోదం తెలపలేదు.

రెండు పర్యాయాలు కోతకు గురైన గట్లు

వంశధార కాలువలు, గొట్టాబ్యారేజీ ప్రాంతం ఎంత బలహీనమో ఈ సంవత్సరం రెండు సందర్భాల్లో చోటుచేసుకున్న ఘటనలే అందుకు ఉదాహరణ. గత నెలలో వంశధారలో 80 వేల క్యూసెక్కు వరద నీరు ప్రవాహిస్తున్న సందర్భంలో బ్యారేజీ దిగువ కుడివైపుల గట్టు కోతకు గురైంది. గట్టును రూ.13.5 లక్షలతో తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నారు. అదేవిధంగా హిరమండలం అక్కరాపల్లి ఈ ఏడాది జూలైలో అండర్ టన్నల్ వద్ద కాలువకు గండి పడింది. దానినీ రూ.5 లక్షలతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టి కాలువలకు నీరు విడిచిపెడుతున్నారు. వంశధార ఉధృతంగా ప్రవహిస్తే కాలువలు, గొట్టాబ్యారేజీ గట్లు ఎప్పుడు ఏవి కొట్టుకుపోతాయో అన్న పరిస్థితి నెలకొంది.

కుడి ప్రధాన కాలువదీ అదే దుస్థితి

గొట్టాబ్యారేజీ కుడి కాలువ ప్రధాన కాలువదీ అదే దుస్థితి. కాలువ గట్లు కోతకు గురయ్యే ప్రాంతంలో సిసి లైనింగ్ పనుల కోసం 2021-22లో రూ.18.45 కోట్లతో అంచనాలు రూపొందించి పరిపాలనా ఆమోదానికి ప్రభుత్వానికి పంపారు. ఏడాది గడచినా ప్రభుత్వం నుంచి క్లియరెన్స్ రాకపోవడంతో 2022-23 రేట్లతో కొత్త ఎస్ఎస్ఆర్‌తో అంచనాలను తయారు చేస్తున్నారు.

ఎత్తిపోతల పథకంతో ఏం ఒరిగేనో?

కాలువలు పటిష్టంగా ఉంటే శివారు భూములకు సైతం సాగునీరందుతుంది. ఈ అంశాన్ని విస్మరించిన ప్రభుత్వం ఆధునికీకరణ పనులను పక్కన పెట్టేసి ఎత్తిపోతల పథకం నిర్మాణానికి సిద్ధమవుతోంది. గొట్టాబ్యారేజీ కుడి ప్రధాన కాలువపై ఎత్తిపోతల ద్వారా 12 టిఎంసిల నీటిని హిరమండలం రిజర్వాయరు నింపేందుకు అంచనాలను రూపొందించింది. ప్రభుత్వం ఇప్పటికే రూ.173 కోట్లతో పాలనా అనుమతులను మంజూరు చేసింది. గొట్టాబ్యారేజీని నింపే ప్రయత్నాలు మంచివే బలహీనంగా ఉన్న బ్యారేజీ, కాలువ గట్లను తక్షణం పటిష్టం చేయడం, ఆధునికీకరణ పనులకు నిధులు మంజూరు చేయాల్సి ఉంది. కాలువలను ఆధునికీకరణ చేయకుండా హిరమండలం రిజర్వాయరులో ఎన్ని టిఎంసిలు నింపినా ఏం ప్రయోజనముంటుందని రైతులు పెదవి విరుస్తున్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

సింగిల్ డెస్క్ ద్వారా 154 అనుమతులు

డిఐసి సమావేశంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

సింగిల్ డెస్క్ కింద జిల్లాలో 154 అనుమతులు మంజూరు చేసినట్లు కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ వెల్లడించారు. కలెక్టరేట్‌లో జిల్లా ఇండస్ట్రీస్ అండ్ ఎక్స్ పర్టు ప్రమోషన్ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో సింగిల్ డెస్క్ విధానం ద్వారా 154 అనుమతులు మంజూరు చేసినట్టు వివరించారు. ఈ విధానం ద్వారా నిర్ణీత సమయంలో సంబంధిత శాఖలు అనుమతులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాకు ఎంఎస్ఎంఇ క్లస్టర్ డెవలెప్‌మెంట్ కింద రెండు క్లస్టర్లు మంజూరయ్యాయని అన్నారు. అందులో ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్, హెల్త్ కేర్ క్లస్టర్ ఉన్నాయని తెలిపారు. ఈ క్లస్టర్ల ఏర్పాటు ప్రతిపాదనలు రాష్ట్ర ప్రాజెక్టు అప్రూవల్ కమిటీ నుంచి నేషనల్ ప్రాజెక్టు అప్రూవల్ కమిటీకి పంపించామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆమోదించిన పారిశ్రామిక ప్రోత్సాహక పాలసి 2023-27 కమిటీ ముందు విధి విధానాలు ఉంచామని అన్నారు. ఈ పాలసీ ద్వారా పెట్టుబడి రాయితీ, సేల్స్ ట్యాక్స్ రాయితీలు, వడ్డీ సబ్సిడీ, ఎపిఐఐసిలో నిర్ధేశించిన ధరకు స్థలం, విద్యుత్ రాయితీ, ఇతర రాయితీలు వస్తాయన్నారు. పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు చిన్న పిల్లలు ఉన్నట్లయితే తల్లులకు సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎపిఐఐసికి పాత్రునివలస దగ్గర భూ కేటాయించామని అన్నారు. ఈ స్థలం ఏ స్థితి ఉందని జోనల్ మేనేజర్ యతిరాజును అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే విద్యుత్, నీరు, రహదారి తప్పనిసరిగా ఉండాలన్నారు. భూమి కేటాయించిన ప్రాంతంలో ఇవి తప్పక అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరిశ్రమల శాఖ ఎడీ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పరిశ్రమలశాఖ ద్వారా జిల్లాలో 41 యూనిట్లకు రూ.1.76 కోట్లు ఇన్సెంటివ్స్ మంజూరు చేసినట్లు చెప్పారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విశ్వమోహన్‌రెడ్డి, సిటిఒ రాణిమోహన్, ఎల్డీయం సూర్యకిరణ్, సుడా డిటిసి శోభన్‌బాబు, ఎపిఇపిడిఎల్ ఇఇ ఎల్సియస్ పాత్రుడు, ఉద్యానవన శాఖ ఎడీ ప్రసాదరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎఇ పద్మావతి, పరిశ్రమలశాఖ సహాయ సంచాలకులు రమణారావు, రఘునాథ్‌రావు, ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు, రమాదేవి పాల్గొన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేయాలి

ప్రచారం చేస్తున్న మోహనరావు

ప్రజాశక్తి- పలాస

పేదల సంక్షేమానికి, అవంతరాలు లేని అభివృద్ధి సాధనకు సిపిఎం ఆధ్వర్యాన ఈ నెల 2న చేపడుతున్న ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.మోహనరావు పిలుపు నిచ్చారు. పలాస, మందస మండలాల్లోని పలుచోట్ల బస్సు యాత్ర విజయవంతం చేయాలని మంగళవారం ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తూ పేదలను మరింత పేదలుగా మార్చేసిందని అన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తుందన్నారు. అందుకే అంతరాలు లేని అభివృద్ధి సాధనకు సిపిఎం ప్రజల సమస్యలు, అవసరాలను ప్రజల అజెండాగా చేసి ప్రత్యామ్నాయ విధానాల కోసం పోరాడుతుందని తెలిపారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలపై భారాలు విపరీతంగా పెరిగిపోయాని, పేదలు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలపై ప్రజలను చైతన్యం చేసేందుకే ఈ బస్సు యాత్ర చేపడుతున్నామని తెలిపారు. ఈ బస్సు యాత్రలో ప్రజలు, కార్మికులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్.గణపతి, పి.దేవేంద్ర, కె.కేశవరావు, హమాలీ సంఘం నాయకులు ఎస్.వల్లభరావు, ఎ.కృష్ణారావు, సిహెచ్.అప్పన్న, ఒ.గణేష్, ఆర్.ఏకాసి, బి.దుర్యోధన, తులసిరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెసి నవీన్

ఈ-శ్రమ్ పోర్టల్ నమోదు వేగవంతం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రేషన్ కార్డుల కోసం ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వలస, అసంఘటిత కార్మికులకు కార్డులు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ తన ఛాంబర్‌లో మంగళవారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా 6,12,408 మంది కార్మికులు నమోదు లక్ష్యంగా నిర్ణయించామని అన్నారు. ఇప్పటి వరకూ 4,91,852 మంది కార్మికులు నమోదు పూర్తయిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు 80.31 శాతం లక్ష్యాన్ని చేరుకున్నామని అన్నారు. మిగిలిన వారి నమోదుకు విస్తృత ప్రచారం కల్పించి అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని చెప్పారు. అలాగే ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదైన డేటా లేబర్ కార్యాలయం నుంచి వచ్చిన వెంటనే రైస్ కార్డ్స్ లేని వారికి కార్డులు మంజూరు చేసేందుకు సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చామన్నారు. ఎసిఎల్ త్వరగా డేటా తెప్పించాలని సూచించారు. జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం ఈ-శ్రమ్ కార్డు ద్వారా ప్రయోజనం పొందవచ్చని వివరించారు. కార్యక్రమంలో డిఎస్ఒ రమణ, జిల్లా పరిషత్ సిఇఒ ఆర్.వెంకట్రామన్, గ్రామ సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, డ్వామా పీడీ చిట్టిరాజు, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ జి.ఎల్లాజీరావు పాల్గొన్నారు.

భువనేశ్వరి పర్యటన వాయిదా

టిడిపి జిల్లా అధ్యక్షులు రవికుమార్

ఆమదాలవలస : ఈ నెల 1న నియోజకవర్గంలో చంద్రబాబు అరెస్టుతో మనస్థాపం చెంది మృతి చెందిన ఆమదాలవలస, బూర్జ మండలాకు చెందిన టిడిపి కార్యకర్తల కుటుం బాలను చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించాల్సి ఉందని, హైకోర్టులో చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరు కావడంతో ఈ కార్యక్రమాన్ని వాయిదా చేసినట్లు టిడిపి జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ తెలిపారు. ఈ మేరకు టిడిపి కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో నిజం గెలవాలి కార్యక్రమాన్ని మళ్లీ ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని అన్నారు. సమావేశంలో టిడిపి ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ దామచర్ల సత్య, ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, సనపల ఢిల్లేశ్వరరావు, తంగి గురయ్య, నాగళ్ళ మురళీధర్, గొండు రవి పాల్గొన్నారు.

నేటి నుంచి విధుల బహిష్కరణ

బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సూర్యారావు

మాట్లాడుతున్న సూర్యారావు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నవంబరు 1 నుంచి 3 వరకు కోర్టు విధులను బహిష్కరించనున్నట్టు బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, న్యాయశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎన్ని సూర్యారావు తెలిపారు. ఈ మేరకు బార్ అసోసియేషన్ భవనంలో మంగళవారం న్యాయవాదులతో సమావేశం నిర్వహించి తీర్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని పిటిషన్లపై రూ.20 వెల్ఫేర్ స్టాంప్‌ని అంటించాలని చేసిన అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ చట్ట సవరణను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం ఉన్న రూ.వంద వెల్ఫేర్ ఫండ్ స్టాంపును రూ.250 పెంచారని అన్నారు. ఈ రెండు తీర్మానాల చట్ట సవరణ జరిగే వరకు అన్ని పిటిషన్లపై రూ.20 వెల్ఫేర్ ఫండ్ స్టాంప్‌ను అంటించడం యథావిధిగా కొనసాగుతుందని చెప్పారు. కొన్ని కోర్టుల్లో కాపీ అఫ్లికేషన్స్‌పై, మెమోలపైనా రూ.20 వెల్ఫేర్ స్టాంపు అంటించమని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. న్యాయవాదుల సంక్షేమ నిధి నుంచి మృతి చెందిన న్యాయవాదుల కుటుంబాలకు ఇస్తున్న డెత్ బెనిఫిట్‌ను రూ.4 నుంచి రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులకు వైద్య ఖర్చుల నిమిత్తం వెల్ఫేర్ ఫండ్ నుంచి ఇస్తున్న ఫైనాన్షియల్ అసిస్టెంన్స్‌ను రూ.50 నుంచి రూ.లక్షకు పెంచాలన్నారు. సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి పొన్నాడ రాము, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, స్పోర్ట్స్ సెక్రటరీ గంగు భాస్కరరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆమదాలవలస : కోర్టు పిటీషన్లు అన్నింటిపై రూ.20 విలువ గల వెల్ఫేర్ స్టాంపును అతికించాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అమరావతి తీసుకున్న నిర్ణయంపై బార్ అసోసియేషన్ అధ్యక్షులు కణితి విజయలక్ష్మి ఆధ్వర్యాన న్యాయవాదులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ న్యాయవాదుల హక్కులు కాలరాస్తూ తీసుకున్న నిర్ణయంపై ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవాదులు ఎవరూ రూ.20 విలువ గల వెల్ఫేర్ స్టాంప్‌ను ఎటువంటి పిటిషన్లపైనా అతికించవద్దని పిలుపునిచ్చారు. న్యాయవాదుల హక్కులను కాలరాస్తూ తీసుకున్న నిర్ణయంపై ఈ నెల 3 వరకు విధులను బహిష్కరించనున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు పైడి వరహానరసింహం, తమ్మినేని అన్నంనాయుడు, బొడ్డేపల్లి మోహనరావు, హనుమంతు ప్రసాదరావు, వాడవలస రాజేశ్వరరావు, గురుగుబెల్లి ప్రభాకరరావు, బూర్లె సీతారాం, అన్నెపు సత్యం పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా భవన నిర్మాణాలు

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

సమీక్షిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో ప్రాధాన్యతా భవనాలు ప్రణాళికాబద్ధంగా ఉండాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పంచాయతీరాజ్ ఇంజినీర్లను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ ఇంజినీర్లతో ప్రాధాన్యతా భవనాలపై మంగళవారం సమీక్షించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ అదనపు కాంపొనెంట్లకు మంజూరు చేసిన నిధులను తక్షణమే వినియోగించాలని ఆదేశించారు. అదనపు నిధులు వినియోగంలో ముందున్న మండలాల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలన్నారు. సంబంధిత ఏజెన్సీలకు అదనపు నిధులు మంజూరుపై పలువురు ఇంజినీర్లు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి ఏజెన్సీకీ గ్రామ సచివాలయ భవనం వారీగా జాబితా తయారు చేసి నిర్ణీత సమయంలో భవన నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల్లో పెండింగ్‌లో భవన నిర్మాణాలపై పలు సూచనలు చేశారు.

సత్వరమే పనులు పూర్తి చేసి ప్రణాళికా బద్ధంగా నిర్మాణాలు జరిగేలా ఏజన్సీలపై ఒత్తిడి పెంచాలన్నారు. నిర్మాణం పూర్తయిన వాటిని ప్రారంభించేందుకు వీలుగా తేదీలను ఖరారు చేయాలన్నారు. వెల్‌నెస్ సెంటర్లు చివరి దశలో వాటిని పూర్తి చేసి అప్పగించాలన్నారు. మెటీరియల్ తీసుకొని పనిచేయని ఏజన్సీలపై చర్యలు తీసుకోవాన్నారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఎఇ మూర్తి, పంచాయతీరాజ్ ఇఇలు, డిఇలు, ఎఇలు, పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి

పలాస : శిరీషకు స్వీట్ తినిపిస్తున్న టిడిపి నాయకులు

శ్రీకాకుళం అర్బన్ : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

బాబుకు బెయిల్‌పై హర్షాతిరేకాలు

స్కిల్ డెవప్‌మెంట్ స్కాంలో 52 రోజులుగా రాజమండ్రి జైల్లో ఉన్న మాజీ సిఎం చంద్రబాబుకు మంగళవారం హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దీంతో టిడిపి శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. పార్టీ జెండాలు చేత పట్టి ర్యాలీలు, బైక్ ర్యాలీలు నిర్వహించారు. సైకో పోవాలి... సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. బాణసంచా కాల్చారు. స్వీట్లు పంచి ఆనందంగా గడిపారు. కోటబొమ్మాళిలో టిడిపి శ్రేణులు స్థానిక కొత్తమ్మతల్లి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుచోట్ల టిడిపి నాయకులతో కలసి జనసేన నాయకులు ర్యాలీల్లో భాగస్వామ్యమయ్యారు. కార్యక్రమంలో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, టిడిపి జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష, మాజీ ఎమ్మెల్యేలు కలమట వెంకట రమణ, బగ్గు రమణమూర్తి, గుండ లక్ష్మీదేవి, ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ నాయకులు కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీకాకుళం నియోజకవర్గ నాయకులు గొండు శంకర్, కోటబొమ్మాళిలో టిడిపి మహిళా అధ్యక్షులు పూజారి శైలజ పాల్గొన్నారు.

\- జిల్లా విలేకరుల యంత్రాంగం, ప్రజాశక్తి

నరసన్నపేట : ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

కొత్తూరు : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ

వజ్రపుకొత్తూరు : నినాదాలు చేస్తున్న నాయకులు

కోటబొమ్మాళి : కేరింతలు కొడుతున్న టిడిపి నాయకులు

పొందూరు : నినాదాలు చేస్తున్న నాయకులు

రణస్థలం : ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

ఇచ్ఛాపురం : బాణసంచా కాల్చుతున్న కార్యకర్తలు

జి.సిగడాం : ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఆమదాలవలస : బాణసంచా కాల్చుతున్న కార్యకర్తలు

మెళియాపుట్టి : ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

అమరవీరుల స్మారకోత్సవాలు విజయవంతం

ఎస్‌పి జి.ఆర్ రాధిక

కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ఎస్‌పి రాధిక

ప్రజాశక్తి- శ్రీకాకుళం

అక్టోబరు 21 నుంచి జిల్లాలో నిర్వహించిన అమరవీరుల స్మారకోత్సవాలు విజయవంతంగా ముగిశాయాని ఎస్‌పి జి.ఆర్.రాధిక తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సంధర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జాతీయ సమైక్యతను చాటుతూ డే అండ్ నైట్ కూడలి నుంచి ఏడు రోడ్ల కూడలి వరకూ దేశ భక్తి గీతాలతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యాన కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి అమరవీరులకు నివాళ్లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శాంతియుత సమాజ స్థాపనలో దేశంలో 188 మంది త్యాగధనులు ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఉత్సవంలో భాగంగా జిల్లాలో వ్యాసరచన పోటీలు, వైద్య శిబిరాలు, ఓపెన్ హౌస్, రక్తదాన శిబిరాలు నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పిలు టి.పి.విఠలేశ్వరరావు, జె.తిప్పేస్వామి, డిఎస్‌పి వై.శృతి, జి.వి.ప్రసాదరావు, విజయ కుమార్, సిఐ పి.శ్రీనివాసరావు, ఆర్ఐ డి.సురేష్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతకు నిదర్శనం పటేల్

శ్రీకాకుళం : చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎస్‌పి రాధిక

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ఐకమత్యా సామరసస్యాంతో ప్రతిఒక్కరూ జాతీయ సమైక్యతాలో భాగస్వామ్యం కావాలని ఎస్‌పి జి.ఆర్ రాధిక పిలుపునిచ్చారు. భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి, కేంద్ర మాజీ హోమ్‌మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. .అనంతరం పోలీసు సిబ్బందితో, అధికారులతో భద్రతను కాపాడడానికి స్వయంగ అంకితమవుతాం... సందేశాన్ని తోటివారందరిలో విస్తరింపచేయడానికి గట్టిగా కషి చేస్తూ సత్యనిష్టతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ దేశాన్ని ఏకతాటిపై నడిపించిన మహనీయుడు పటేల్ అని కొనియాడారు. ఆపరేషన్ పోలో అనే చర్యల ద్వారా దృఢ సంకల్పంతో భారతదేశంలో అనేక సంస్థానాలను విలీనం చేసి భారతదేశాన్ని ఏకతాటిపైకి తెచ్చి, దేశ ఐక్యతకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి సర్దార్ అని అన్నారు. ప్రతిఒక్కరూ దేశ సమైక్యత, సమగ్రతకు కృషి చేయాలన్నారు. అంతర్గత భద్రతకు ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి జాతీయ ఐక్యతాలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. దేశ స్ఫూర్తిని, అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి టి.పి.విఠలేశ్వరరావు, డిఎస్‌పిలు వై.శృతి, ఎస్. వాసుదేవ్, డి.ప్రసాదరావు, విజయకుమార్, ఆర్ఐ డి.సురేష్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఐక్యత రన్‌ను నగరంలో నిర్వహించారు. మంగళవారం పటేల్ జయంతి, రాష్ట్రీయ ఏక్తాదివాస్‌లో భాగంగా స్థానిక ఆర్ట్స్ కాలేజ్ నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు నిర్వహించిన 'యూనిటీ రన్'ను అదనపు ఎస్‌పి టి.పి.విఠలేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఐక్యతా పరుగులో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యూనిటీ రన్ అంబేద్కర్ కూడలి నుంచి ఏడు రోడ్ల కూడలి వద్దకు సాగి మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పటేల్ దేశానికి చేసిన సేవలకు గుర్తుగా ఈ ఐక్యతా పరుగును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన దృఢ సంకల్పంతో స్వాతంత్ర్యానంతరం అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి భారతదేశాన్ని ఏకతాటిపైకి తెచ్చి, దేశ ఐక్యతకు కషిచేశారని అన్నారు. కార్యక్రమంలో డిఎస్‌పి వై.శృతి, డి.ప్రసాద్, సిఐ పి.శ్రీనివాసరావు, ఆర్ఐ డి.సురేష్, ఎస్ఐలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : భారతదేశం గర్వించదగ్గ మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ట్రిపుల్ ఐటి ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు అన్నారు. శ్రీకాకుళం రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యాన రాష్ట్రీయ ఏక్తా దివస్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎఒ మునిరామకృష్ణ, అకాడమిక్ డీన్ కె.మోహన్ కృష్ణచౌదరి, డిప్యూటీ ఎఒ డాక్టర్ రఘుపతిరావు, వెల్ఫేర్ డీన్ గేదెల రవి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.ముకుందరావు, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వి.సింహాచలం, డాక్టర్ బి.శ్రీధర్, ఆర్.మల్లీశ్వరి, డాక్టర్ జి.ఈశ్వరరావు, డాక్టర్ ఆర్.గణపతిరావు, డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి కార్యదర్శి బి.కుమార్ రాజు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాల భారతదేశ నిర్మాణానికి కృషి చేసి విజయం సాధించిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. కార్యక్రమములో డిప్యూటీ లైబ్రేరియన్ వి.వి.జి.ఎస్.శంకరరావు, లైబ్రేరియన్ ఎస్.వి.రమణమూర్తి, పి.రామమోహన్, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమాజ ఆవిష్కరణలో స్టార్ వాకర్స్ క్లబ్ సేవలు అమోఘమని నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేష్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో మంగళవారం మాజీ మంత్రి సుంకరి ఆళ్వార్ దాస్ జయంతిని పురష్కరించుకొని వాకర్స్ ఇంటర్నేషనల్ డేను, సర్దార్ వల్లభభాయి పటేల్ జయంతిని పురష్కరించుకొని ఏక్తాదివాస్ కార్యక్రమాన్ని స్టార్ వాకర్స్‌క్లబ్ అధ్యక్షులు శాసపు జోగినాయుడు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రూ.40వేలు వెచ్చించి అందించిన స్పోర్ట్స్ దుస్తులను గిరిజన విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిపిఆర్ఓ కె.చెన్నకేశవరావు, లయన్స్ క్లబ్ హర్షవల్లి వ్యవస్థాపకులు హారికాప్రసాద్, గజల్స్ గాయకుడు డాక్టర్ ఎం.వాసుదేవాచారి పాల్గొన్నారు.

కాకినాడ ఆదిత్యలో...

నగరంలోని కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి డైరెక్టర్.బి.ఎస్.చక్రవర్తి, ప్రిన్సిపాల్ ఎన్.వి.వేణుగోపాల్‌లు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి.విక్రమ్, లక్ష్మీకాంత్, లైబ్రేరియన్ పి.కృష్ణారావు పాల్గొన్నారు.

నౌపడ: సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ప్రభుత్వన్నత పాఠశాలలో 75 అడుగుల జాతీయ పతాకంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం సమైక్యతా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య ఆధ్వర్యాన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసిన నివాళ్లర్పించారు. అనంతరం విద్యార్థులతో జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు ఆదికేశవరెడ్డి, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, రాము, చిన్నారావు పాల్గొన్నారు.

కవిటి: కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాల, కళ్యాణి ఆంగ్ల పాఠశాల, ఎస్విజె విద్యాసంస్థల్లో వల్లభాయి పటేల్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు జి.విష్ణుమూర్తి, బి.హరి, పాపారావు, ఎస్విజె ప్రిన్సిపాల్ ఎం.భాస్కరరావు, పి.సత్యనారాయణ, కళ్యాణి పాఠశాల సిబ్బంది బి.రాణి, గీత పాల్గొన్నారు.

లావేరు: భారతరత్న ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని స్థానిక శాఖా గ్రంథాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వల్లభాయ్‌పటేల్ చిత్రపటానికి గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళ్లర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు ఎ.గడ్డియ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: భారతరత్న, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతిని ధర్మవరం శాఖా గ్రంథాలయంలో మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి గ్రంథాలయాధికారి మలిపెద్ది చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళ్లర్పించి మాట్లాడుతూ విశాల భారతదేశ నిర్మాణానికి కృషి చేసి విజయం సాధించిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అన్నారు. వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్రపై విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులను గ్రంథాలయాధికారి అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు సూర్యనారాయణ, గ్రంథాలయ పాఠకులు దాసరి రమణ, ముద్దాడ నవీన్, పొట్నూరు మధు, బగ్గు జగదీష్, మహేష్, సూరిబాబు, ప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: స్థానిక శాఖా గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈయన చిత్రపటానికి గ్రంథాలయాధికారి కె.రామకృష్ణ, భవిత స్కూల్ ఉపాధ్యాయులు భాస్కర్, బి. అచ్చుతారావు పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమములో గ్రంథాలయ పాఠకులు పాపారావు, నారాయణ, ఉమామహేష్, సహాయకులు బాబురావు, విద్యార్థులు పాల్గొన్నారు.

నందిగాం: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ ఐక్యతాదినోత్సవం సందర్భంగా పెద్దతామరాపల్లి మండల పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె.గున్నయ్య ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యతా ప్రతిజ్ఞను విద్యార్థులచే చేయించారు. ఐక్యతకు సూచికగా మానవహారం, ఐక్యతా గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. శంకరరావు, కుమారి, వనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

బుర్జ: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను స్థానిక జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా

నౌపడ: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.తవిటినాయుడు, ఎన్ఎస్ఎస్ పిఒ రాగూర్, శశిధర్, అధ్యాపక, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రతిజ్ఞ చేసారు.

ఆమదాలవలస: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి దినోత్సవాన్ని జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ జలుమూరు రవిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థుల చేత జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మేరా మట్టి దేశ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి. శ్యాంసుందరరావు, అధ్యాపక, అధ్యాపకేతరులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండలంలోని దూసి అంగన్వాడీ కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త పంచాది లతా దేవి, అంగన్వాడీ సహాయకురాలు రమణమ్మ, మధ్యాహ్న భోజన కార్మికురాలు సూరీడమ్మ, చిన్నారులు పాల్గొన్నారు.

టెక్కలి: టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన వేడుక రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబురు గోవిందమ్మ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బేపల సతీష్‌కుమార్, కో-ఆర్డినేటర్ వి.లూక్‌పాల్, టి.త్రినాధరావు, ఎస్.ధర్మారావు. కంచరాన శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

రణస్థలం: స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని మంగళవారం ఆయన చిత్రపటానికి ఎంపిపి ప్రతినిధి, వైసిపి నాయకులు పిన్నింటి సాయికుమార్, జెడ్‌పిటిసి టొంపల సీతారాం పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ స్వాతంత్ర్యం కోసం చేసిన సేవలు చరిత్రలో నిలుస్తాయని, దేశ ఐక్యతకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహంతి పెదరాము నాయుడు, మండల జెసిఎస్ ఇన్‌ఛార్జి చిల్ల వెంకట్ రెడ్డి, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా ఓటర్ల జాబితా

కోటబొమ్మాళి: ఓటర్లు జాబితాలో సవరణలు నిష్పక్షపాతంగా నిర్వహించాలని టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ తెలిపారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో కోట బొమ్మాళి, సంతబొమ్మాళి బిఎల్‌ఒలు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాశ్విత వలసలు, తాత్కాలిక వలసలు గుర్తించాలని, మృతుల ఓట్లును తొలగించేటప్పుడు సంబంధిత కుటుంబం

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నూరుల్ కమర్

నుంచి మరణధ్రువీకరణ పత్రం లేదా గ్రామ పెద్దల అనుమతి తీసుకోవాలని సూచించారు. చేర్పులు చేసేటప్పుడు పోటోను ఖచ్చితంగా సేకరించాలని, అలాగే ఈ విషయాల్లో అన్ని రాజకీయ పార్టీల నేతల సూచనలు పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. జాబితాల సవరణలో తేడాలు వచ్చినా, ఉన్నవారిని లేనట్లు, లేనివారిని ఉన్నట్లు నమోదు చేసినట్లు ఫిర్యాదులు వచ్చినా క్షమించేదిలేదన్నారు. ఈ సందర్భంగా బిఎల్‌ఒలకు, అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. తహశీల్దార్లు జామి ఈశ్వరమ్మ, చలమయ్య, సిఎన్‌డిటి కె.రాము, డిటి మధు, ఆర్ఐలు పాల్గొన్నారు.

వాయిదా వేసిన అంశాన్ని అజెండాలో ఎందుకు చేర్చలేదు?

మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్ల నిలదీత

ప్రజాశక్తి- పలాస

గత సమావేశంలో వాయిదా పడిన అంశం తరువాత జరిగిన సమావేశంలో అజెండాలో పెట్టకపోవడం తీవ్రమైన తప్పిదమని మున్సిపల్ కౌన్సిలర్లు దువ్వాడ శ్రీకాంత్, వజ్జ బాబూరావులు చైర్మన్, అధికారులకు నిలదీశారు. పలాస మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షత మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ గత సమావేశంలో 311 దుకాణాల లైసెన్సును రద్దు చేస్తున్నామనే అంశం వాయిదా పడిందని, దానిని మరోమారు చర్చించేందుకు నేడు సమావేశంలో మొదటిగా అజెండాలో ఎందుకు పొందు పర్చలేదని అధికారులను నిలదీశారు. కెటిరోడ్ అభివృద్ధి పనులకు ఎలా వినియోగిస్తున్నారని నిలదీశారు. దీనిపై కౌన్సిలర్ వజ్జ బాబూరావు కలుగజేసుకొని ఆ అంశం అజెండాలో మెదటిగా ఉండాలని, కమిషనర్ దానిని చూసుకోవాల్సి

అధికారులను నిలదీస్తున్న బాబూరావు (ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న గిరిబాబు)

ఉందని, దీనివలన భవిష్యత్‌లో న్యాయపరమైన చిక్కులతో పాటు కౌన్సిల్ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. దీనిపై చైర్మన్ గిరిబాబు మాట్లాడుతూ తప్పిదం జరిగిన మాట వాస్తవేమని, అయితే దుకాణాలు లైసెన్స్ రద్దు చేయకుండా వాటిపై రెన్యూవల్ చేసుకునే చర్యలు చేపడుతున్నామని అన్నారు. చైర్మన్, కమిషనర్ టి.నాగేంద్రకుమార్‌లు మాట్లాడుతూ 14వ ఆర్థిక సంఘం నిధులు సకాలంలో ఖర్చుచేయకపోవడంతో ఆ నిధులు అభివృద్ధి పనులకు వినియోగించుకుంటామని ఉన్నతాధికారుకు కోరామని, దీంతో వారు వినియోగించు కోవాలని చెప్పడంతో రూ.8 కోట్ల నిధులు ఉండగా ఉద్యోగుల జీతాలు, విద్యుత్ చార్జీలకు మూడు నెలలకు సరిపడే నిధులు ఉంచుకొని కెటిరోడ్ అభివృద్ధి పనులకు రూ.4 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. కో-ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్, కౌన్సిలర్లు గురిటి సూర్యనారాయణ, దుర్గా శంకర్ పాండామాట్లాడుతూ ముత్యాలమ్మకోనేరు (నెహ్రూ పార్కు)కు ఇప్పటికే రూ.50 లక్షలు ఖర్చు చేశారని అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదని, నెహ్రూ పార్కులో అభివృద్ధి పనులు చేపట్టి సుందరంగా తయారు చేయాలని కోరారు. కమిషనర్ టి.నాగేంద్రబాబు మాట్లాడుతూ అమృత్ 2.20 అనే కేంద్ర పథకం ద్వారా మున్సిపాలిటీలో ఉన్న చెరువులు అన్నింటిని కేంద్ర ప్రభుత్వ నిధులు ద్వారా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు బోర బుజ్జి. మీసాల సురేష్ బాబు, కౌన్సిలర్లు బల్ల రేవతి, శర్వాన గీత, పోతనపల్లి ఉమ, బోర చంద్రకళ, తంగుల శాలత, జోగ త్రివేణి. గుజ్జు జోగారావు, కౌన్సిలర్ కర్రి మాధవరావు, పిచ్చుక అజయ్. సనపల సింహాచలం ఉన్నారు.

'జ్ఞానభారతి' విద్యార్థుల ప్రతిభ

అభినందిస్తున్న జ్ఞానభారతి యాజమాన్యం

ఇచ్ఛాపురం: స్థానిక జ్ఞానభారతి పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి క్లస్టర్ మీట్‌లో పతకాలు సాధించి జాతీయ స్థాయిలో జరగనున్న పోటీలకు ఎంపికకావడం హర్షణీయమని భారతి విద్యా సంస్థల కార్యదర్శి జోహార్ ఖాన్ అన్నారు. అక్టోబరు 26 నుంచి 29 వరకు జరిగిన క్లస్టర్- 7 అథ్లెటిక్స్ మీట్‌కు నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నంలో అదానీ వరల్డ్ స్కూల్‌కు పాల్గొరని అన్నారు. ఈ అథ్లెటిక్స్ మీట్ పోటీల్లో పదో తరగతికి చెందిన డి.అశ్వద్ధామ రాష్ట్రస్థాయిలో హైజంప్ మూడో స్థానాన్ని కైవసం చేసుకుని బ్రోన్జ్ మెడల్ పొందారని అన్నారు. అలాగే పదో తరగతి చదువుతున్న మరో విద్యార్థి బి.సునీల్ ట్రిపుల్ జంప్‌లో రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానాన్ని పొంది సిల్వర్ మెడల్ కైవసం చేసుకుని జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్ పోటీలకు అర్హతను పొందారని తెలిపారు. ఈ నెల నుంచి 7 వరకు నిర్వహించనున్న నేషనల్ సిబిఎస్ఇ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. కార్యదర్శితో పాటు పాఠశాల ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వి.రమణమూర్తి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఐ.బి.పండా, హెడ్ మినిస్టర్ రషీదా సుల్తానా, ఎఒ ప్రేమ్ సతాజ్‌ఖాన్, మేనేజర్ ప్రమోద్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు కైలాస్ పండా, డి.రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

కరచాలనం చేస్తున్న ఎమ్మెల్యే అశోక్, రాజు

'కలిసి సాగుదాం'

ప్రజాశక్తి- కవిటి

రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీలు కలిసి పనిచేసి విజయదుందుభి మోగించాలని ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆకాంక్షించారు. మండలంలోని రామయ్యపుట్టుగలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిడిపి జనసేన సమన్వయ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇరు పార్టీలు ఉమ్మడిగా పనిచేసి వైసిపి ఆగడాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. దీని కోసం రాబోయే రోజుల్లో నియోజకవర్గ స్థాయిలో భారీ స్థాయిలో ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేసే ఆలోచన ఉన్నట్టు తెలిపారు. జనసేన నాయకులు దాసరి రాజు, లోళ్ల రాజేష్ మాట్లాడుతూ అరమరికలు లేకుండా కలిసికట్టుగా పోరాడితే విజయం ఏకపక్షమేనని అన్నారు. సమావేశంలో నియోజకవర్గంలోని టిడిపి, జనసేన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సొంతూరికే సాగునీరు అందివ్వలేని మంత్రి

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరీష

వజ్రపుకొత్తూరు: సొంతూరు దేవునల్తాడకి సాగునీరు అందివ్వలేని దుస్థితిలో మంత్రి అప్పలరాజు ఉన్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస నియోజకవర్గం సమన్వయకర్త గౌతు శిరీష మండిపడ్డారు. మంగళవారం వంశధార శివారు ప్రాంతంలోని లింగాలపాడు, పాతటెక్కలి, ఎస్‌జె పురం, పొల్లాడ, దేవునల్తాడలో సాగునీరు అందక పంట నష్టపోయిన పొలాలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ మంత్రి అప్పలరాజుకు గౌతు, కింజరాపు కుటుంబాలను విమర్శించడం తప్ప నియోజకవర్గం అభివృద్ధి కోసం కనీసం పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. నియోజకవర్గం లో కొండలను కొల్లగొట్టడానికి ఉన్న శ్రద్ధ సాగునీరు అందించడంలో లేదన్నారు. మంత్రి అప్పలరాజు మాటల మంత్రి తప్ప చేతల మంత్రి కాదని ఎద్దేవా చేసారు. ఐదేళ్లగా అధికారంలో ఉండి సాగునీరు అందించలేని అసమర్థ మంత్రిగా చరిత్రలో మిగిలిపోతారన్నారు. రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే

బాధిత రైతుతో మాట్లాడుతున్న గౌతు శిరీష

ఎప్పుడైనా వంశధార కాలువలను పరిశీలించారా అని ప్రశ్నించారు. మంత్రి స్వగ్రామం దేవునల్తాడలోనే రైతులు మంత్రి అప్పలరాజుపై సాగునీటి కోసం కారాలు, మిరియాలు నూరుతున్నారంటే నియోజకవర్గంలో మంత్రి పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. 2019 నుండి సాగునీరు అందడం లేదని చెబుతున్న రైతులకు మంత్రి ఏమి సమాధానం చెబుతారని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వజ్జ బాబూరావు, సూరాడ మోహనరావు, పుచ్చ ఈశ్వరరావు, కర్ని రమణ, శశిభూషణ్, గోవింద పాపారావు, అట్టాడ రఘు, అప్పారావు, అఖిల్ పాల్గొన్నారు.

కోరన్న, మంగన్నలే స్ఫూర్తి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

దేశ వ్యాప్తంగా సహజ సంపదలను ప్రజలకు దక్కనీయకుండా కార్పొరేట్లకు పాలకులు కట్టబెడుతున్నారని, ప్రజలపై తీవ్ర నిర్బంధాలను అమలు చేస్తూ నియంతృత్వపు పోకడలను అవలంబిస్తున్నారని ఎపి రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ అన్నారు. శ్రీకాకుళం గిరిజనోద్యమంలో అమరులైన కోరన్న, మంగన్నలు వర్ధంతి సందర్భంగా నగర శివారుల్లో నిర్మించిన స్థూపం వద్ద మంగళవారం నిర్వహించారు. ముందుగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనతరం జిల్లా కార్యదర్శి తాండ్ర అరుణ అధ్యక్షత సభ నిర్వహించారు. ఈ సభలో ఝాన్సీ మాట్లాడుతూ గిరిజన రైతాంగ ఉద్యమంలో 1967 అక్టోబరు 31న కోరన్న, మంగన్నలు తొలి అమరులయ్యారన్నారు. గిరిజన ప్రాంతంలో జరుగుతున్న దోపిడీ, పీడన, అణిచివేతలకు వ్యతిరేకంగా గిరిజన

మాట్లాడుతున్న ఝాన్సీ

సంఘం నాయకత్వాన ఉద్యమిస్తున్న క్రమంలో భూస్వామ్య వర్గం దాడి చేసి తుపాకులతో కాల్పులు చేసి వారిని హత్య చేశారరని అన్నారు. ఈ ఉద్యమంలో 360 మందికిపైగా అమరులయ్యారన్నారు. వారి స్ఫూర్తితో ప్రస్తుత గిరిజన రైతాంగ విముక్తి పోరాటాలు కొనసాగుతున్నాయని అన్నారు. వారి అమరత్వానికి 56 ఏళ్లు గడుస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వం 'అటవీ పరిరక్షణ బిల్లు-2023'ను తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టాన్ని ప్రతిఘటించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సభలో ఎపి రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి దంతులూరు వర్మ, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఐటి అభివృద్ధి బూటకం

ప్రజాశక్తి- ఆమదాలవలస

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సైబరాబాద్ నగర నిర్మాణం అంతా తానే అభివృద్ధి చేశానని చెప్పడం ఒట్టి బూటకమని, అదంతా ఎల్లో మీడియా అద్భుత కల్పన అని వైసిపి ప్రచార విభాగం జోనల్ ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్ అన్నారు. పట్టణంలోని బొడ్డేపల్లిపేటలో ఉన్న జగనన్న ప్రజాసేవ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. మొన్న తెలంగాణ రాష్ట్రంలోని గచ్చిబౌలిలో జరిగిన చంద్రబాబు నాయుడు గ్రాటిట్యూడ్ సభ ఒక సామాజిక తరగతి, వాళ్ల మనుగడ కోసం నిర్వహించుకున్న ఆత్మీయ కలయిక లాంటిదని ఎద్దేవా చేశారు. దానిలో పాల్గొని మాట్లాడిన వారందరూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధం లేని వారని అన్నారు. 1995-2004 మధ్య ఐటీ అభివృద్ధి, సైబరాబాద్ నిర్మాణం చంద్రబాబు చేశారని బాకాలు ఊదుతున్న వారందరూ 2014-19 మధ్యన చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు ఒక్క సాఫ్ట్‌వేర్ కంపెనీ పెట్టించలేకపోయారో చెప్పాలని ప్రశ్నించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పైడి రామారావు, కొప్పల ఈశ్వరరావు, అన్నెపు కృష్ణ, రాఘవేంద్ర, రామ్మోహన్, రాజశేఖర్ పాల్గొన్నారు.

పేదల పెన్నిధి ఇందిరాగాంధీ

విగ్రహం వద్ద నివాళ్లర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఆమదాలవలస : బ్యాంకులను జాతీయం చేసి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి పేదల పెన్నిధిగా నిలిచారని పిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి అన్నారు. పట్టణంలోని గేటులో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి మంగళవారం పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానిగా ఉక్కు మహిళగా దేశానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. దేశ సర్వతో ముఖాభివృద్ధి కోసం అనేక సంస్కరణలు చేసి దేశాభివృద్ధికి బాటలు వేశారని అన్నారు. దేశ అభివృద్ధి జరిగిందంటే ఇందిరమ్మ పాలనలోనేనని అన్నారు. సాగుతాగు నీరు లేక ఇబ్బంది పడుతున్న దళితుల అభివృద్ధికి నీరు కోసం బావులను తవ్వించిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఆయనకు నివాళ్లర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి బొడ్డేపల్లి గోవింద గోపాల్, బస్వా షణ్ముఖరావు, లఖినేని సాయిరాం, పప్పల వెంకటరమణ, కూన సుందరరావు, గురుగుబెల్లి కృష్ణమూర్తి, ఊస రమణ, లఖినేని సునీల్‌కుమార్, దాలయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 39వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యాన పార్టీ కార్యకర్తలు స్వచ్ఛంద రక్తదానం చేశారు. నగరంలోని ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంకు సహకారంతో నిర్వహించిన ఈ శిబిరాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ పూర్వ అధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి ప్రారంభించారు. ఈ మేరకు 20 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, ప్రతినిధులు కె.సత్యనారాయణ, బి.చిన్మయిరావ్, కాంగ్రెస్ కమిటీ జిల్లా నాయకులు సనపల అన్నాజీరావు, కె.వి.ఎల్.ఈశ్వరి, బస్వ షణ్ముఖరావు, మంత్రి నరసింహమూర్తి, లక్కినేని సునీల్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

మండలం జాతీయ రహదారిపై పతివాడపాలెం ఫ్లైఓవర్‌పై మంగళవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో తెప్పలవలస గ్రామానికి చెందిన యాగటి రామప్పడు (35) మృతి చెందాడు. పోలీసుల వివరాలు ప్రకారం రామప్పడు లావేరు గ్రామానికి చెందిన తోట అప్పలరాజు కలిసి సోమవారం విజయనగరం పైడితల్లమ్మ పండగకు ద్విచక్ర వాహనంపై వెళ్లి వస్తుండగా తెల్లవారి నిద్రమత్తులో అదుపు తప్పి డివడర్‌ను ఢీ కొనడంతో అక్కడికక్కడ మృతి చెందాడు. మృతునికి భార్య భవాని, ఇద్దరు కుమారులున్నారు. అప్పలరాజు గాయాలతో చికిత్స పొందుతున్నాడు. ఎఎస్ఐ లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని మృతదేహం

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి- జి. సిగడాం

మండలం సంతవురిటి గ్రామ సమీపంలో సోమవారం సాయంత్రం పోలాలకు వెళ్లి వస్తున్న గ్రామస్తులు ఒక వృద్ధాప్య మహిళ పొలంలో పడి ఉండడం కనిపించింది. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌కి ఫోన్ చేసి శ్రీకాకుళం ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందుతుండగా అర్ధరాత్రి సమయంలో మృతి చెందినట్లు వైద్యులు జి.సిగడాం పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. ఈ వృద్ధ మహిళను ఎవరైనా గుర్తించినట్లయితే ఎస్ఐ చామంతుల రామారావు 6309990877, స్టేషన్‌రైటర్ శంకర్ 9441569033 నెంబర్లుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి- నందిగాం

మండలం అన్నాపురం గ్రామంలో విద్యుత్ షాక్‌తో ఒకరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సంతబొమ్మాళి మండలం హనుమంతు నాయుడుపేట గ్రామానికి చెందిన పరపటి తమ్మయ్య పనులు చేయటానికి వచ్చి విద్యుత్ స్తంభం ఎక్కి వైర్లు బిగిస్తుండగా విద్యుతాఘాతానికి గురై పైనుండి కింద పడ్డాడు. ఈయనను పోలీసులు టెక్కలి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం ఆస్పత్రికి తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. నందిగాం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సామగ్రి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్

విద్యాభివృద్ధికి ప్రాధాన్యం

ప్రజాశక్తి- టెక్కలి

సిఎం జగన్మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. స్థానిక మండల రీసోర్సు కేంద్రంలో మంగళవారం జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా సరఫరా కాబడ్డ వంట సామాగ్రి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యలో సమూల మార్పులు తీసుకురావడమే ఇందుకు కారణమన్నారు. ఉపాధ్యాయులు సిఎం ఆలోచనలను అర్థం చేసుకోవాలన్నారు. మండలంలోని పలు పాఠశాలలకు పంపిణీ కాబడ్డ వంట సామాగ్రిని, గ్రంథాలయ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు దల్లి తులసిరావు రెడ్డి, దాసుపురం చిన్నారావు, కన్వీనర్ సిగిలిపల్లి మోహనరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.40 వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

మండలంలో బడే కుప్పన్నపేట కార్యస్థానంగా పనిచేస్తున్న స్పందన ఫౌండేషన్ మంగళవారం తాళ్ళవలసలో ఆచారి కుటుంబానికి అందించిన రూ.5 వేల ఆర్థిక సహాయంతో కలిపి మొత్తం రూ. 40వేలు అందించింది. తాళ్లవలసకు చెందిన గోవిందకు గత సంవత్సర కాలంగా కుడి హిప్‌జాయింట్ అరిగిపోయి మంచానికే పరిమితమైన పరిస్థితిలో కుటుంబ జీవనం, తన వైద్యం కష్టంగా మారింది. రెక్కాడితేగాని డొక్కాడని వీరు స్పందన ఫౌండేషన్‌ను ఆశ్రయించగా వారు తక్షణమే స్పందించి వైద్య పరీక్షలు నుండి ఆపరేషన్, సర్జరీ అనంతరం వైద్య ఖర్చుల వరకు చేదోడువాదోడుగా ఉంటూ ఇంటికి సరిపడా నిత్యావసర వస్తువులు, పిల్లల దుస్తులు, చికిత్స కొరకు వివిధ దఫాలుగా మొత్తం రూ.40 వేలు ఆర్థిక సాయం అందించడంతో ఆచారి కుటుంబం సేవాసంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు షణ్ముఖరావు, పాగోటి సుందర్, శివారెడ్డి పాల్గొన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి అప్పలరాజు

వైసిపిలో పలువురి చేరిక

పలాస: పలాస మంత్రి కార్యాలయంలో మంగళవారం మందస మండలం లింబుగాంకు చెందిన 25 కుటుంబాలు టిడిపి నుంచి వైసిపిలోకి చేరారు. వారికి మత్స్య, పశుసంవర్థకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు వైసిపి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానంఇంచారు. పార్టీలో చేరిన వారు పులారి కామయ్య, నర్తు మల్లేశ్వరరావు, మండల తవిటమ్మ, కరగాన పాపారావు,కరగానా హేమరాజు, కరగానా దానమ్మ, రాజానా సంతోష్ కుమార్, సాలిన వరలక్ష్మి, బధకల మహాలక్ష్మి ఉన్నారు. కార్యక్రమంలో మందస ఎంపిపి డొక్కరి దానయ్య, సచివాలయం కన్వీనర్ గణపతి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు సురేష్ ఫాణిగ్రహి, సర్పంచ్ ప్రతినిధి సవరయ్య మాస్టారు, ఎంపిటిసి మాజీ సభ్యులు లక్ష్మీనారాయణ, నర్తు తిరుపతి పాల్గొన్నారు.

పొలాలను పరిశీలిస్తున్న జనసేన నాయకులు

సాగునీరు ఇవ్వకుండా కుంటిసాకులు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

సాగునీరు ఇవ్వకుండా స్థానిక మంత్రి కుంటి సాకులు చెబుతున్నారని జనసేన పలాస నియోజకవర్గ నాయకులు డాక్టర్ వి.దుర్గారావు అన్నారు. మంగళవారం పెద్దబొడ్డపాడ, సీతాపురం, కూర్మనాథపురం గ్రామాల రైతులతో కలిసి ఎండిన పంట పొలాలను పరిశీలించారు. సాగునీరు అందివ్వకుండా సాధికార యాత్ర ఎవరికోసం చేస్తున్నారని ప్రశ్నించారు. వంశధార ఎడమ కాలువ శివారు భూములు సాగునీరు లేక వరి పంటలు పొట్ట దశలో ఎండిపోవడం భాడకరమన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు సంవత్సరాలుగా సాగునీరు అందివ్వడంలేదన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి వేళల్లో పెట్టుబడి పెట్టి పంట చివరి దశలో ఎడమ కాలువ నీరు అందకపోవడం ప్రభుత్వ తప్పిదమేనని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో శ్యాం కుమార్, బాలరాజు, కీలు రాజారావు, ధర్మారావు, తమ్మినాను తారకేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

పాఠశాల ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను మంగళవారం సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లు, నోట్స్‌లను పరిశీలించారు. చాప్టర్ వారీగా పూర్తిచేసిన సిలబస్‌పై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబెట్టారు. మౌలిక వసతులు, మధ్యాహ్నం భోజనం పథకం అమలుపై ప్రధానోపాధ్యాయులు ఎన్. శోభారాణిని అడిగి తెలుసుకున్నారు.

మెడల్స్‌ను వేస్తున్న హెచ్‌ఎం విశ్వనాథ్

స్విమ్మింగ్ పోటీలకు ఐదుగురు ఎంపిక

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

స్కూల్ గేమ్స్ స్కూల్ ఫెడరేషన్ స్విమ్మింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు ప్రభుత్వ హైస్కూల్ చదువుతున్న లలితా బెహరా, సుభద్ర, మనోజ్ బెహరా, సింహాద్రి బెహరా ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు ఎన్.విశ్వనాథ్ మంగళవారం తెలిపారు. ఈ నెల 7 నుంచి మూడు రోజుల పాటు శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యాపారవేత్త బత్తుల వెంకటరమణ క్రీడాకారులకు రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారని అన్నారు. కార్యక్రమంలో జయలక్ష్మి హేమకుమారి, కామరాజు, పీడీ టి.గణేష్, శారద, స్విమ్మింగ్ కోచ్ బత్తుల రామారావు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న డాక్టర్ రాజేష్

సేవా కార్యక్రమాలు చేపట్టాలి

ప్రజాశక్తి- పలాస

విద్యార్థులు చదువుతో పాటు విరివిగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆస్ట్రేలియాలో స్థిరపడ్డ వైద్యులు రాజేష్ అన్నారు. పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తన సొంత నిధులు రూ.20 వేలు వ్యయంతో గ్రీన్ బోర్డులు పంపిణీ చేశారు. అనంతరం ఐక్యరాజ్యసమితి దినోత్సవం సందర్భంగా పలాస లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులు తరగతి గదిలో చెప్పిన పాఠాలను ఇంటికి వెళ్లిన వెంటనే చదవడం ద్వారా పబ్లిక్ పరీక్షల్లో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసేందుకు వీలు ఉంటుందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రోణంకి హేమాచలం, కార్యదర్శి ఎన్.అప్పారావు, డాక్టర్ కుమార్ నాయక్, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.మధు, పి.వి.రమణ, బి.నర్సింహులు, కొండల మధుబాబు పాల్గొన్నారు.

పంటలు ఎండుతున్నా నీరు ఇవ్వరా?

ప్రజాశక్తి- పలాస

వరి పంటకు సాగునీరు అందక పంట భూములు ఎండిపోతున్నా వంశధార నీరు ఎందుకు సరఫరా చేయలేకపోతున్నరని మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉంగ సాయికృష్ణ వంశధార అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఉంగ ప్రవీణ అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సమావేశంలో వంశధార ద్వారా నీరు అందించాలని అడుగుతున్నా ఎందుకు సరఫరా చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. పంట భూములకు సాగునీరు అందక రైతులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకులు, వంశధార అధికారుల నిర్లక్ష్యం వలనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులను నిలదీశారు. పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి మాట్లాడుతూ గతేడాది ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియ విధానం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, అటువంటి పరిస్థితి రాకుండా ముందస్తుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు

అధికారులను నిలదీస్తున్న వెంకటరావు చిట్టి

తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఉద్దానం, పల్లపు ప్రాంతాల్లో కోతులు విపరీతంగా గ్రామాల్లోకి వస్తున్నాయని, వాటిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని రెంటికోట, మాకన్నపల్లి సర్పంచ్‌లు శాసనపురి తిరుమలరావు, సైని దేసయ్య అటవీశాఖ అధికారులకు కోరారు. అడివిపందులు ఆహార పంటలను నాశనం చేస్తున్నాయని, దీంతో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారని అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. మండల ప్రత్యేకాహ్వానితుడు సాయికృష్ణ, చినంచల ఎంపిటిసి బమ్మిడి దుర్యోధన మాట్లాడుతూ ఈ ఏడాది వరి పంట పూర్తిగా నాశనమైందని, ప్రతి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు కొత్త రుణాలు మంజూరు చేసి ఆరుతడి పంటలు పండించు కొనేందుకు విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సమావేశానికి వివిధ శాఖల అధికారులు ఎందుకు విధిగా హాజరు కావడంలేదని, హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉంగ సాయికృష్ణ ఎంపిడిఒ ఎన్. రమేష్ నాయుడును కోరారు. హౌసింగ్ ఎఇ, డిఇఇలు లబ్ధిదారుల నుంచి మామూళ్లు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని సభ దృష్టికి తీసుకువెళ్లారు. తిత్లీ తుఫాన్ సమయంలో నవర గోవిందపురం గ్రామంలో విద్యుత్ స్తంభాలు పడిపోయినా ఎందుకు పునరుద్ధరణ పనులు చేపట్టలేదని విద్యుత్ శాఖ అధికారులపై ఉంగ సాయికృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో వైస్ ఎంపిపిలు తలగాన శ్రీరాములు, నవర దాలమ్మ, తహశీల్దార్ ఎల్ మధుసూదనరావు, వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో అవకతవకలు

మాట్లాడుతున్న పద్మావతి

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

ఇటీవల నిర్వహించిన ఇంటింటా ఓటర్ల సర్వే కార్యక్రమం తగిన ఫలితాలు ఇవ్వలేదని సర్వే అధికారుల నిర్లక్ష్య కారణంగా ఓటర్ లిస్టులో అవకతవకలు చోటుచేసుకున్నాయని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మండపాక కనకారావు, ఉపాధ్యక్షులు మైలిపల్లి పోలీసు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా అన్ని రాజకీయ పార్టీలతో, బిఎల్ఒలతో ఓటర్ల నమోదు ప్రత్యేక అధికారి పద్మావతి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టిడిపికి చెందిన నాయకులు ఓటర్ల లిస్ట్‌పై ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటింటా సర్వే సక్రమంగా జరగలేదని, ఒకే కుటుంబంలో ఉన్న ఓటర్లందరూ వేర్వేరు పోలింగ్ బూత్‌లో ఉన్నారని, వారందరినీ సరి చేయాలని చెప్పినప్పటికీ అది జరగలేదని ఆందోళన వ్యక్తం చేశారు, అలాగే చనిపోయిన, వలస ఓటర్లను తొలగించలేదని వాపోయారు. తాము కొత్తగా ఇచ్చిన కొత్త ఓటర్ల చేర్పులు కూడా సక్రమంగా జరగలేదని తెలిపారు. స్పందించిన ప్రత్యేక అధికారి పద్మావతి మాట్లాడుతూ మంచి ఓటరు లిస్ట్ తయారీకి తగు చర్యలు తీసుకుంటామని తక్షణమే పరిశీలించి అవసరమైన చర్యలు చేపడతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, జెసిఎస్ కన్వీనర్ చిల్ల వెంకటరెడ్డి, టిడిపి నాయకులు వి. రామకృష్ణ బాగాది అప్పలనాయుడు, బిజెపి నేతలు మన్నె సురేష్ కుమార్, పివి రత్నం, జనసేన కాంగ్రెస్ పార్టీ నాయకులు, రణస్థలం, లావేరు, జి.సిగడాం, ఎచ్చెర్ల తహశీల్దార్లు సనపల కిరణ్ కుమార్, దిలీప్ చక్రవర్తి, వేణుగోపాలరావు, సత్యనారాయణ, ఎలక్షన్ డిటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో విద్యార్థి దశ నుంచి ఎయిడ్స్ వ్యాధిపై, నివారణా చర్యలపై అవగాహన కల్పించడంలో భాగంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు క్షయ నివారణాధికారి డాక్టర్ ఎన్.అనురాధ తెలిపారు. నగరంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఇటీవల ఎయిడ్స్ నియంత్రణపై జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు నగదు బహుమతులను మంగళవారం అందజేశారు. ఈ పోటీల్లో 56 మంది విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. వారిలో కాశీబుగ్గ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎన్.కార్తికేయ, బి.పూర్ణచంద్రరావులు మొదటి బహుమతిని సాధించారు. వారికి రూ.5 వేలు నగదు

మాట్లాడుతున్న డాక్టర్ అనురాధ

బహుమతిని అందజేశారు. రెండో బహుమతిని శ్రీకాకుళం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.వరప్రసాద్, ఎన్.సాయి దేవహర్ష దక్కించుకున్నారు. వారికి రూ.4 వేలు నగదు బహుమతిని అందజేశారు. అలాగే ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.కృష్ణచైతన్య, జి.అగస్త్యరాంలు తృతీయ బహుమతిని సాధించారు. వారికి రూ.3 వేలు నగదు బహుమతిని అందజేశారు. కన్సలేషన్ బహుమతులను ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు దక్కించుకున్నారు. వారికి రూ.2 వేలు వంతున బహుతలను అందజేశారు. నవంబరు 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విజేతలకు ప్రశంసాపత్రాలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఆరోగ్య సురక్ష' పేదలపాలిట వరం

ప్రజాశక్తి- నరసన్నపేట

ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు వరం వంటిదని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మంగళవారం కామేశ్వరపేట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించి తద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే సిఎం జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి ఆరంగి మరళి, డాక్టర్‌సెల్ అధ్యక్షుడు ముద్దాడ బాల భూపాల నాయుడు, సర్పంచ్‌లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తూరు: మండలంలో మెట్టూరు బిట్-2లో ఎంపిడిఒ ఎం.పావని అధ్యక్షతన జగన్నన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరానికి వైసిపి జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు హాజరయ్యారు. శిబిరానికి వచ్చిన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి పొద్దిన సింహాచలం, పి.ఆదినారాయణ, పి.సంజీవురావు, ప్రశాంత్, బి.రఘు, పి.నారాయణ పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: పొల్లాడలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రతినిధి పాలిన శ్రీనివాసరావు, ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, ఎంపిడిఒ సిహెచ్ ఈశ్వరమ్మ, సర్పంచ్‌లు అట్టాడ గోపి, గాధ అఖిల్, బత్తిన ప్రసాద్, ఎంపిటిసి గుంటు మాకయ్య, మాజీ సర్పంచ్ జి. గున్నమ్మ పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: పంచాయతీ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, ఎంపిడిఒ కె. ఫణీంద్రకుమార్, మండల వైసిపి అద్యక్షుడు నూక సత్యరాజు, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, వైస్ ఎంపిపి బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారామకృష్ణ, వైసిపి నాయకులు సంపతిరావు హేమసుందరరాజు, పేడాడ వెంకటరావు, బాలకృష్ణ, అనురుద్రుడు, నంబాళ్ల రాజశేఖర్, టెక్కలి ఎంపిపి సరోజనమ్మ, ఎంఇఒ ఎల్.వి. ప్రతాప్, డిటి మధు, ఇఒపిఆర్‌డి బొడ్డేపల్లి రామారావు పాల్గొన్నారు.

పొందూరు: మండలం రాపాక గ్రామంలో కింతలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ప్రతినిధి వండాన వెంకటరావు, వండాన సూరపనాయుడు, ఎంపిటిసి-2 ప్రతినిధి కోట నాగరాజు, వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, ఎఎంపి చైర్మన్ బాడాన సునీల్‌కుమార్, వైసిపి మండల జెసిఎస్ బాడాన వెంకట కృష్ణారావు, వైసిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి బండారు జైప్రతాప్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు గాడు నాగరాజు, ఉపసర్పంచ్ అనకాపల్లి గోవిందరావు, వైద్యాధికారులు



పొందూరు : మందులను పంపిణీ చేస్తున్న నాయకులు

మల్లేశ్వరమ్మ, రమేష్‌నాయుడు, సెక్రటరీ శాంతిస్వరూప్ పాల్గొన్నారు.

గార : మండలంలోని కొర్ని నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షలో రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు పాల్గొని రక్తపోటు, సుగర్ వ్యాధుల వైద్యులు పరీక్షలు చేయించారు. అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఇద్దరు అంగన్వాడీ కార్యకర్తలకు నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి గొండు రఘురాం, పీస గోపి పాల్గొన్నారు.

రణస్థలం: మండలంలోని వెల్పురాయి గ్రామ సచివాలయంలో వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షను ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, జెడ్‌పిటిసి టొంపల సీతారాం ప్రారంభించారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన సంపూర్ణ పౌష్టికాహార స్టాల్సను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఆర్.వి.రమణమూర్తి, పంచాయతీ అధికారి ప్రభాకరరావు, మండల ఎఒ ధనుంజయరావు, సర్పంచ్ మీసాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రాణ త్యాగాలు, ఆత్మ బలిదానాలు, పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తూ వెట్టి చాకిరి, యాజమాన్య అనుకూల చట్టాలను తీసుకొచ్చిందని, అటువంటి చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖరావు అన్నారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఎఐటియుసి 104వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వమించారు. సంఘం జిల్లా అధ్యక్షులు డోల శంకరరావు, కార్యదర్శి కొమర భాస్కరరావు, ముఖ్య సలహాదారు చిక్కాల గోవిందరావు జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణి, అప్పలరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మాడుగల రాఘవ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల పోలారావు, బైక్ మెకానిక్ వర్కర్స్ యూనియన్ నాయకులు చిట్టి సింహాచలం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాజ్యలక్ష్మి

బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి హెచ్చరించారు. మండలంలోని బెల్లుపడ సచివాలయంలో 12, 13, 14 వార్డులకు సంబంధించి బాల్య వివాహంపై మంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ వార్డు పరిధిలో బాల్య వివాహం పూర్తిగా నిర్మూలించాలన్నారు. కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ నీలాపు లక్ష్మి, వార్డు వాలంటీర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రసాద్

కరువు జిల్లాగా ప్రకటించాలి

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్

శ్రీకాకుళం అర్బన్ : రాష్ట్రంలో వందేళ్ల కాలంలో ఎప్పుడూ లేని వర్షాభావ పరిస్థితి నెలకొందని, ఈ ఖరీఫ్ సీజన్‌లో సుమారు 24 లక్షల ఎకరాలకు నీరందక సాగుకు నోచుకోలేదని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ అన్నారు. నగరంలోని క్రాంతి భవనంలో సిపిఐ జిల్లా మహాసభలు మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి రూ. వేల పెట్టుబడులు పెట్టినా చివరకు పంట చేతికి అందని దుస్థితి నెలకొందని అన్నారు. కాలువ ఆయకట్టు భూములకు పంట చివరి దశలో సాగునీరు లేక వర్షాభావ పరిస్థితులతో నీరు అందక పంటలు ఎండి పోతున్నాయన్నారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు మాట్లాడుతూ వంశధార, తోటపల్లి, మడ్డువలస రిజర్వాయర్ల కాలువల్లో ఎరుకుపోయిన మట్టి తుప్ప, డొంకలు పూడికలను తొలగించకపోవడంతో సాగునీరు అందడం లేదని అన్నారు. అనంతరం 9 మందితో నూతన కన్వీనర్ కమిటీని ఎన్నుకున్నారు.

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

శ్రీకాకుళం అర్బన్ : జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యాన పెద్దపాడు ఎపి ఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం కళ్లద్దాలను పంపిణీ చేశారు. గతంలో కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం ఉన్నట్టు గుర్తించి కళ్లద్దాలు సిఫార్సు చేసిన 71 మందికి కళ్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ బి.నమ్రతాప్రియ, టి.చిరంజీవి నాయుడు, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.జ్యోతి అందజేశారు. ఆప్తాలమిక్ అధికారి ఎం.ఆర్.కె.దాస్ కంటి ఆరోగ్యం - సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎల్ హెచ్‌పి కె.రాజేశ్వరి, ఎఎన్‌ఎం వి.పద్మప్రియ, ఆశాకార్యకర్త కె.అప్పన్నమ్మ పాల్గొన్నారు.

ఆటో యూనియన్ అధ్యక్షునిగా ఉమ

ఆమదాలవలస : మండల కేంద్రం నుండి పాలకొండకు రాకపోకలు సాగించే. శ్రీమణికంఠ ఆటో యూనియన్ సంఘ అధ్యక్షునిగా బసవ ఉమామహేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆటో యూనియన్ ఎన్నికలో అధ్యక్షునిగా ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా రాజు, కార్యదర్శిగా ఎన్ కృష్ణను ఎన్నుకున్నారు. రెండవసారి యూనియన్ అధ్యక్షునిగా తనను ఎన్నుకోవడం పట్ల ఉమామహేశ్వరరావు ఆటో యూనియన్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఆటో కార్మికుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలి

పొందూరు: ఆమదాలవలస పట్టణంలో కొర్లకోట రోడ్డులో శ్రీనివాస కళ్యాణ మండపంలో బుధవారం స్పీకర్ తమ్మినేని సీతారాం అధ్యక్షతన జరగనున్న వైసిపి నియోజకవర్గం సర్వసభ్య సమావేశానికి అందరూ హాజరుకావాలని వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్ కోరారు. ఈ సమావేశానికి వైసిపి మంత్రులు బొత్స సత్యనారాయణ, వై.వి.సుబ్బారెడ్డి, ధర్మాన కృష్ణదాసు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉదయం 10గంటలకు నిర్వహించే మండలంలోని సచివాలయ కన్వీనర్లు, డైరెక్టర్లు, గృహసారథులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

కవిటి: మండలం బొరివంక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఎఇ నేతాజీ ఒక ప్రకటనలో తెలిపారు. మెంటినెన్స్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో మాణిక్యపురం, బల్లిపుట్టుగ, కుసుంపురం, బొరివంక, బిజి పుట్టుగ, ఇద్దివానిపాలెం పంచాయతీల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ప్రజా రక్షణ భేరిపై ప్రచారం

పోస్టర్ అవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ప్రజా రక్షణ భేరి పేరుతో సిపిఎం నిర్వహిస్తున్న బస్సుయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం మండల కన్వీనర్ ఎన్.మోహనరావు కోరారు. మంగళవారం నగరంపల్లిలో ఆయన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 2వ తేదీన మందసలో బస్సుయాత్ర ప్రారంభమవుతుందని ప్రజలందరూ విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రజా వ్యతిరేక చర్యలవలన ప్రజలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాధనంతో కూడగట్టుకున్న ప్రభుత్వ రంగ సంస్థలు బ్యాంకులు, ఇన్సూరెన్సు, రైల్వే, పోస్టల్, టెలికాం, స్టీల్‌ప్లాంట్‌లను నిర్వీర్యం చేయడమే కాకుండా, కార్పొరేట్లకు కారు చవుకగా అప్పగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నవంబర్ 15న విజయవాడలో ప్రజా ప్రదర్శన, బహిరంగసభ ఉంటుందని తెలిపారు. కార్యక్రంలో సిపిఎం మండల నాయకులు టి.భాస్కరరావు, రామకృష్ణ, ఎన్. చంద్రయ్య, ప్రజాసంఘాల నాయకులు టి.లక్ష్మి, మల్లేసు, ఆదినారాయణ, సుధాకర్ పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలే మినీ బ్యాంకులు

ఆమదాలవలస : ప్రభుత్వం మహిళా సంఘాలకు అనుకూలంగా తీసుకున్న నిర్ణయం ప్రకారం ఇక అన్ని గ్రామీణ ప్రాంతాల్లో పంచసూత్రాలు పాటించిన స్వయంశక్తి సంఘాలే మినీ బ్యాంకులుగా వ్యవహరించవచ్చని వైఎస్ఆర్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు మహిళలకు సూచించారు. మంగళవారం మండలంలోని దన్నానపేటలో స్వయంశక్తి సంఘాల అధ్యక్షుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బ్యాంకులు అందిస్తున్న ప్రధానమైన రెండు సేవలను ఇక అన్ని ఎ-గ్రేడ్ స్వయంశక్తి సంఘాలు నిర్వహించవచ్చని తెలిపారు. రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ, సభ్యుల నుంచి డిపాజిట్ల సేకరణ, అవసరం మేరకు అప్పులు ఇచ్చి తిరిగి తక్కువ వడ్డీతో వసూలు చేసుకోవచ్చని వివరించారు. గతంలో ఈ సౌకర్యం లేక మైక్రో ఫైనాన్స్ సంస్థల ద్వారా అధిక వడ్డీలకు వాడుకోవాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ నిర్ణయంతో సొంత నిధులను వినియోగించుకొనే అవకాశం వచ్చిందని తెలిపారు. పొదుపు మహిళలు తమ సొంత అవసరాలైన పిల్లల చదువు, కుటుంబ ఆరోగ్యం, వ్యాపార పెట్టుబడులు, వ్యవసాయ పెట్టుబడులు, ఇతర కుటుంబ అవసరాలకు తమ స్వయంశక్తి సంఘంలోనే తీర్మానం చేసుకొని పొదుపు ఖాతా నుంచి అప్పుగా వినియోగించుకోవచ్చని తెలిపారు. వడ్డీ కూడా సంఘసభ్యుల నిర్ణయం ప్రకారమే ఉంటుందని తెలిపారు. తద్వారా వచ్చిన వడ్డీ అంతా సంఘసభ్యులకు చెందుతుందని సభ్యులందరికీ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సంఘం విఒఎ రమణమ్మ, అధ్యక్షులు ఉషారాణి, పుష్ప పాల్గొన్నారు.

భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి- రణస్థలం

వాగులు, వంకలు చివరికి శ్మశానాలను సైతం వదలకుండా ఆక్రమించి దర్జాగా విక్రయిస్తున్నారని, ఆక్రమించి విక్రయిస్తున్న భూములను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకొని ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని దేబారికి పైడిరాజు జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం జిల్లా గ్రీవెన్స్‌లో దేబారికి పైడిరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. రణస్థలం మండలం నెలివాడ గ్రామానికి చెందిన పతివాడ శ్రీరామమూర్తి, సత్యనారాయణ, పాండ్రంకి సింహాచలం, పొదిలాపు అప్పలనాయుడు ఈ నలుగురు వ్యక్తులు సర్వే నెంబరు 3/3 లో 2.35 సెంట్లు శ్మశాన వాటిక అమ్మేశారని, అలాగే సుమారు 10 సర్వేనెంబర్లలో గల భూమి పేదల డిపట్టాలు పొంది లక్షలాది రూపాయలకు అమ్మకాలు జరిపారని, వెంటనే ఆ భూములు వెనక్కు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ విషయంపై స్థానిక రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆయన కలెక్టర్ కి ఇచ్చిన ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే వాటిపై ఉన్న పట్టాలను రద్దుచేసి ప్రభుత్వ భూమిని వెనక్కు తీసుకోవాలని, ఆక్రమణలు జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

డ్రోన్ ఉపయోగంపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి- ఆమదాలవలస

కృషి విజ్ఞాన కేంద్రం దత్తత గ్రామమైన సరుబుజ్జిలి మండలంలోని ఇసకలపాలెంలో డ్రోన్ ఉపయోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కెవికె ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ డ్రోన్ ఉపయోగించి కలుపు మందులు, పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు 90 శాతం వరకు నీటిని ఆదా చేసుకోవచ్చని, అలాగే 25 నుండి 30 శాతంవరకు మందులను ఆదా చేసుకోవచ్చన్నారు. శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ బాలకృష్ణ మాట్లాడుతూ దత్తత గ్రామంలోని రైతులు సమిష్టిగా ఈ సాంకేతికతను ఉపయోగించు కున్నట్లయితే ఒకరోజులో 10 నుండి 15 ఎకరాలు విస్తీర్ణంలో పిచికారీ చేసుకొని సమయం ఆదాతో పాటు కూలీలకు అయ్యే ఖర్చు కూడా తగ్గుతుందన్నారు. డాక్టర్ ఎస్.కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఉధృతంగా వ్యాపిస్తున్న సుడిదోమ తదితర తెగుళ్లను తగ్గించడానికి ఒక ప్రాంతంలో ఉన్న రైతులందరూ ఉమ్మడిగా సస్యరక్షణ చర్యలను చేపట్టినట్లయితే ఉధృతిని

డ్రోన్లపై రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త

సకాలంలో అరికట్టడమే కాకుండా ఇతర రైతుల పొలాలకు సోకకుండా ఉపయోగకరంగా ఉంటుందని, వీటికి కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా అందిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు. మండల ఎఒ బి.పద్మనాభం, నిక్రా పథక రీసెర్చ్ ఫెలో జి.శిల్ప పాల్గొన్నారు.